ఎమ్మెల్సీ కవితను కలిసిన శాలివాహన నాయకుడు వెంకటేశ్

ఎమ్మెల్సీ కవితను కలిసిన శాలివాహన యువజన నాయకుడు, బీఆర్ఎస్‌వై ఆలేరు ప్రధాన కార్యదర్శి వెంకటేశ్

మోటకొండూర్, డిసెంబర్ 26 : రాష్ట్రంలో మరుగున పడుతున్న కుమ్మర్ల శాలివాహన వృత్తిలోని సమస్యలపై శాసన మండలిలో మాట్లాడాలని ఎమ్మెల్సీ కవితను శాలివాహన జిల్లా యువజన నాయకుడు జీవిలికపల్లి వెంకటేశ్ కోరారు. హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో గురువారం ఆయన ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. రాజకీయాల్లో కుమ్మరి శాలివాహన నాయతకు అవకాశం కల్పించాలని, అన్ని రంగాల్లో కుమ్మర్లు అభివృద్ధి చెందడం కోసం పలు పథకాలను అమలు చేయడంపై శాసనమండలిలో చర్చించాలని కోరారు. ఆయన వెంట దూగుట్ల నరేశ్, నిమ్మలూరి శ్రీనివాస్, రేపాక రాంబాబు ఉన్నారు.

పీఏసీఎస్ చైర్మన్‌గా మరో రెండేళ్లు రామిరెడ్డినే కొనసాగిస్తాం

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

పీఏసీఎస్ భవనాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల, ఎంపీ చామల

యాదగిరిగుట్ట, డిసెంబర్ 26 : రైతుల కోరిక మేరకు మరో రెండేళ్ల పాటు ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం చైర్మన్‌గా ఇమ్మడి రామిరెడ్డినే కొనసాగించే బాధ్యత తనదని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. రూ.70 లక్షల పీఏసీఎస్ నిధులతో మండలంలోని సైదాపురంలో గల అంజనాపురి కాలనీలో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనాన్ని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎన్‌డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాటబత్తిని ఆంజనేయులు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, ఆలేరు పీఏసీఎస్ చైర్మన్ మల్లేశ్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చైతన్యారెడ్డి, వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, మదర్ డెయిరి మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, పీఏసీఎస్ డైరక్టర్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు మర్యాల విద్యార్థినులు

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన మర్యాల ఉన్నత పాఠశాల విద్యార్థినులు

బొమ్మలరామారం, డిసెంబర్ 26 : సీఎం కప్-2024 రాష్ట్ర స్థాయి మహిళా కబడ్డీ టోర్నమెంట్‌కు మండలంలోని మర్యాల జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఎంపికైనట్లు జీహెచ్ఎం పి .నిర్మల జ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16 నుంచి 21వ తేదీ వరకు జిల్లా కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో అక్షిత, శ్రావణి, రేణుక ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. వీరు ఈ నెల 27 నుంచి 30 వరకు మహబూబ్‌నగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఆడనున్నట్లు చెప్పారు. జిల్లాస్థాయి ఫుట్ బాల్ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన దీపిక, సోనియా ఈ నెల 27 నుంచి 30 వరకు హకీంపేటలో నిర్వహించే పోటీల్లో పాల్గొననున్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఉపాధ్యాయులు శ్రీకాంత్, స్వరూపరాణి, సిద్దులు, రాజు, ముఖీద్, రవీశ్వర్, సుజాత, శ్రీధర్, నాగజ్యోతి, శ్రీదేవి గురువారం అభినందించారు.

అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు ప్రతిపాదిత స్థలం వద్ద నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

సిమెంట్ పరిశ్రమ రద్దు చేస్తున్నట్లు ప్రకటించాలి : సీపీఎం

రామన్నపేట, డిసెంబర్ 26 : మండల కేంద్రంలో అదానీ గ్రూప్ ఏర్పాటు చేయదలచిన అంబుజా సిమెంట్ పరిశ్రమను రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం వెంటనే ప్రకటన జారీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య అన్నారు. కొమ్మాయిగూడెం సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో పరిశ్రమ ప్రతిపాదిత స్థలం గేటు ఎదుట గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు ముక్త కంఠంతో సిమెంట్ ఫ్యాక్టరీని వ్యతిరేకించి రెండు నెలలు దాటినా ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయకుండా గందరగోళానికి గురి చేస్తుందని మండి పడ్డారు.

గత రెండ్రోజుల నుంచి భారీ యంత్రాలు, వాహనాలతో పనులు జరుగుతున్నాయని, ప్రభుత్వం ప్రజలకు హాని కలిగించే పరిశ్రమను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు శానగొండ వెంకటేశ్వర్లు, ఎర్ర కాటమయ్య, అంతటి సత్తయ్య, సాగర్ల శుఖర్, మల్లేశం, జంగయ్య, ప్రశాంత్, లింగస్వామి పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొట్టిన లారీ.. ఒకరికి గాయాలు

క్షతగాత్రుడి వివరాలు తెలుసుకుంటున్న సీఐ చరమందరాజు

మఠంపల్లి, డిసెంబర్ 26: బైక్‌ను లారీ ఢీకొనడంతో ఒకరికి గాయాలైన ఘటన మండల కేంద్రంలోని రైల్వే ఫ్లై ఓవర్ సమీపంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగార్జున సిమెంట్స్ ఫ్యాక్టరీ మెస్‌లో వంట మాస్టర్‌గా పనిచేస్తున్న హుస్సేన్ విధులు ముగించుకొని బైక్‌పై తన స్వగ్రామమైన హుజూర్‌నగర్ మండలంలోని లింగగిరి గ్రామానికి బయలుదేరాడు. మండల కేంద్రంలోని రైల్వే ఫ్లై ఓవర్ సమీపంలోకి రాగానే హుజూర్‌నగర్ నుంచి నాగార్జున సిమెంట్స్ ఫ్యాక్టరీ వైపు వెళ్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో హుస్సేన్‌కు గాయాలయ్యాయి. కాగా, అదే సమయంలో విధుల నిమిత్తం మట్టపల్లి వెళ్తున్న సీఐ చరమందరాజు వెంటనే గాయపడిన వ్యక్తిని 108 అంబులెన్స్‌లో హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హుస్సేన్ కుటుంబ సభ్యులకు ఫోన్‌లో సమాచారం ఇచ్చారు.

జనవరిలో 'తెలంగాణ గోల్డ్ కప్-2025'

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 26: తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనవరిలో తెలంగాణ గోల్డ్ కప్-2025 క్రికెట్ టోర్నీ నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా హెడ్ కోచ్ వి.సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌తో పాటు 32 జిల్లాల్లో ఈసారి తెలంగాణ గోల్డ్ కప్ పేరుతో క్రికెట్ సంబురాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ముందుగా నమోదు చేసుకున్న జట్లకు మాత్రమే అవకాశం కల్పిస్తామని తెలిపారు. విజేతలకు రూ.50 వేల నగదు బహుమతి, రన్నరప్‌కు రూ.25 వేలు అందించనున్నట్లు వివరించారు. సూర్యాపేట జిలా క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 87908 03238 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

రోడ్ సైడ్ వెహికిల్స్!

ఆగిఉన్న వాహనాలే.. మృత్యు శకటాలు!

రోడ్డు పక్కన పార్కింగ్‌తో ప్రమాదాలు

కొయ్యలగూడెం వద్ద రోడ్డు పక్కన ఆగిఉన్న లారీ(ఫైల్)

చౌటుప్పల్, డిసెంబర్ 26 : ఎన్‌హెచ్ 65పై ప్రయాణం అంటేనే వాహనాదారులు జంకుతున్నారు. చౌటుప్పల్ మండలవ్యాప్తంగా వారానికి ఒకటి, రెండు రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అయితే వీటిలో అధికంగా రోడ్డు పక్కన ఎలాంటి సిగ్నల్స్ లేకుండా పార్కింగ్ చేసిన వాహనాలను వెనుక నుంచి ఢీకొని, అతివేగం, రోడ్డు క్రాసింగ్‌ల వద్దే జరుగుతున్నాయనేది ఇటీవల జరిగిన ప్రమాదాలు చెబుతున్నాయి. ఈ ఘటనల్లో అనేక మంది మృత్యువాత పడగా, చాలామంది క్షతగ్రాతులుగా మిగిలి పోయారు. అయినా కూడా రోడ్డు సైడ్ వాహనాలు ఆపడాన్ని కొంత మంది డ్రైవర్లు మానడం లేదు. అదే విధంగా సడెన్‌గా మరమ్మతులకు గురైన వాహనాలను కూడా ఎలాంటి సిగ్నల్స్ లేకుండా రోడ్డుపైనే నిలుపుతుండడంతో వెనుకాల వచ్చే వెహికిల్స్ ఢీ కొని ప్రమాద బారిన పడుతున్నారు.

నిరుపయోగంగా ట్రక్ లే బై..

మండల పరిధిలోని బొర్రెలగూడెం, ధర్మోజిగూడెం, లింగోజిగూడెం తదితర గ్రామాల్లో జీఎంఆర్ సంస్థ ట్రక్ లే బై లను ఏర్పాటు చేసింది. కానీ వాటిని ఎవరూ వినియోగించకుండా రన్నింగ్ వే పక్కన పార్కింగ్ చేస్తున్నారు. దీనివల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయి. డిసెంబర్ 9న మండల పరిధిలోని దండు మల్కాపురం శివారులో డీజిల్ అయిపోయి ఎయిర్‌లాక్ కావడంతో లారీ ఆగిపోయింది. ఈ లారీనీ నల్లగొండ డిపోకు చెందిన ఆర్టీసీ డీలక్స్ బస్సు వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ సయ్యద్ సలీం పాష(50) క్యాబిన్‌లో ఇరుక్కుపోయి మృతి చెందాడు. కొంతమందికి గాయాలు కూడా అయ్యాయి. ఇలాంటి సంఘటనలు చౌటుప్పల్ ఎన్‌హెచ్ 65 పరిధిలో చాలానే జరిగాయి. మరికొన్ని రోజుల్లో సంక్రాంతి పండుగ నేపథ్యంలో హైవేపై వాహనాల రాకపోకలు మరింత పెరుగుతాయి. కాబట్టి రోడ్డు పక్కన వాహనాలు నిలుపకుండా ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ప్రజలు పోలీసులు, అధికారులను కోరుతున్నారు.

దండు మల్కాపురంలో రోడ్డు మీద ఆగి ఉన్న లారీని ఢీకొన్న బస్సు(ఫైల్)

డ్రైవర్లు బాధ్యతాయుతంగా ఉండాలి

రహదారిపై వాహనాలు మరమ్మతులకు గురైతే ఇండికేటర్ వేసుకోవాలి. అవసరమైతే క్రోన్ పెట్టుకోవాలి. జీఎంఆర్ ఏర్పాటు చేసిన ట్రక్ లే బైలను ఉపయోగించుకోవాలి. డ్రైవర్లు ఇష్టారాజ్యంగా హైవే పక్కన పార్కింగ్ చేయరాదు. చాలా సార్లు వాహనాలు రోడ్డుకు నిలిపితే.. మా సిబ్బంది వాటిని పక్కకు పెట్టించారు. అంతేకాకుండా పెట్రోలింగ్ కూడా ముమ్మరంగా నిర్వహిస్తున్నాం. కొన్ని సార్లు డ్రైవర్లకు కూడా అవగాహన కల్పిస్తున్నాం. రోడ్ సైడ్ పార్కింగ్ చేయకుండా డ్రైవర్లు బాధ్యతాయుతంగా మెలగాలి

– మన్మథకుమార్, సీఐ

అశోక్ కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆర్థిక సాయం

ఆత్మకూరు(ఎం), డిసెంబర్ 26 : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త, లారీ డ్రైవర్ గట్టు అశోక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఒక కాలును కోల్పోయాడు. విషయం తెలుసుకున్న కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొప్పుల హరిదీప్‌రెడ్డి చికిత్స నిమిత్తం అందించిన రూ.10వేలను స్థానిక పార్టీ నాయకులు గురువారం అశోక్ కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరె భిక్షపతి, మాజీ ఎంపీటీసీ యాస కవిత, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కొరె వెంకన్న, నాతి రాజు, అబ్బ సాయిలు, ఉపేందర్‌రెడ్డి, హైమద్, శంకర్, ప్రదీప్ పాల్గొన్నారు.

కూరెళ్ల గ్రంథాలయానికి బైబిల్ బహూకరణ

కూరెళ్ల విఠలాచార్యకు బైబిల్‌ను అందిస్తున్న నాయకులు

రామన్నపేట, డిసెంబర్ 26 : క్రిస్మస్ పండుగ సందర్భంగా స్థానిక జియోను గాస్పల్ చర్చి పాస్టర్ రేపాల ప్రకాశ్ గుప్తా, కమిటీ సభ్యులు ప్రపంచంలోని ప్రథమ ముద్రణ బైబిల్‌ను గురువారం పద్మశ్రీ కూరెళ్ల విఠలాచార్యకు అందించారు. కార్యక్రమంలో ప్రభు వరకుమార్, అబ్రహం కుమార్, దైద జేమ్స్, సిజీకియ, జెస్సీ మార్టిన్, కృష్ణమూర్తి, కడియం డేవిడ్ ఉన్నారు.

సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు : ఎస్ఐ

మోత్కూరు, డిసెంబర్ 26 : సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ నాగరాజు అన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో గురువారం ఆయన వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. అదే విధంగా ఆర్‌సీ పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మద్యం సేవించి, నిబంధనలు అతిక్రమించి వాహణాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అప్పుల బాధ తాళ లేక వ్యక్తి ఆత్మహత్య

బీరెల్లి నర్సయ్య (ఫైల్)

అడ్డగూడూరు, డిసెంబర్ 26 : మండల కేంద్రంలో గురువారం అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాలు.. మండల కేంద్రానికి చెందిన బీరెల్లి నర్సయ్య(55) స్థానికంగా కిరాణా షాపు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల వ్యక్తిగత అవసరాల కోసం పలుచోట్ల అప్పులు చేశాడు. వడ్డీలు పెరుగడంతో అప్పు తీర్చే దారిలేక తీవ్ర ఆందోళనకు గురై ఈ నెల 22న పురుగుల మందు తాగాడు. గమనించిన భార్య సత్యవతి వెంటనే 108 వాహనంలో సూర్యాపేట ప్రభుత్వ జనరల్ దవాఖానకు తరలించింది. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృత చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నటు ఎస్ఐ పేర్కొన్నారు.

యువతి అదృశ్యంపై కేసు

హుజూర్‌నగర్, డిసెంబర్ 26: ఓ యువతి అదృశ్యంపై స్థానిక పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. హుజూర్‌నగర్‌కు చెందిన కర్నె స్పందన (22) పీజీ పూర్తి చేసి ప్రస్తుతం ఇంటి వద్ద ఖాళీగా ఉంటోంది. ఈ నెల 24వ తేదీన తల్లిదండ్రులు పనుల కోసం బయటకు వెళ్లగా స్పందన ఇంట్లోనే ఉంది. తల్లిదండ్రులు సాయంత్రం తిరిగి వచ్చిచూడగా ఇంట్లో కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికారు. ఎక్కడా ఆచూకీ లభ్యం కాకపోవడంతో గురువారం స్పందన తల్లి నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ ముత్తయ్య తెలిపారు.

పశువుల కొట్టం దగ్ధం

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ క్రాంతికుమార్

తుంగతుర్తి, డిసెంబర్ 26: గుర్తు తెలియని వ్యక్తులు పశువుల కొట్టానికి నిప్పు పెట్టిన ఘటన మండలంలోని కొత్తగూడెంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన వర్ధెల్లి మంగయ్యకు గ్రామ సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో పశువుల కొట్టం ఉంది. ఇటీవల అక్కడే ఇంటి నిర్మాణం కూడా చేపడుతున్నాడు. ఇంటికి అవసరమైన దర్వాజాలు, కిటికీలు, తలుపులు పశువుల కొట్టంలో భద్రపరిచాడు. అయితే, గుర్తు తెలియని వ్యక్తులు పశువుల కొట్టానికి నిప్పు పెట్టడంతో దర్వాజాలు, కిటికీలు, తలుపులతో పాటు ఎడ్లబండి పూర్తిగా దగ్ధమైంది. సుమారు రూ.50 వేల ఆస్తి నష్టం జరిగినట్లు మంగయ్య తెలిపాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్ఐ క్రాంతికుమార్ గురువారం ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

పట్టణంలో పెరిగిన రోడ్డు ప్రమాదాలు

యాదగిరిగుట్ట, డిసెంబర్ 12 : పట్టణంలో గతేడాదితో పోలిస్తే 2024లో రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగడంతో పాటు సైబర్ నేరాలు కూడా స్వల్పంగా పెరిగాయి. 2024 సంవత్సరంలో గుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన నేరాలు, ప్రమాదాలతో పాటు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన వివరాలను గురువారం పట్టణ సీఐ రమేశ్ విడుదల చేశారు. 2023లో 38 రోడ్డు ప్రమాదాల కేసులు నమోదుకాగా, ఈ ఏడాది వాటి సంఖ్య 53కు చేరింది. గతేడాది 4 సైబర్ కేసులు నమోదు కాగా.. ఈ ఏడాది 5 అయ్యాయి. మత్తు పదార్థాలకు సంబంధించి 4 కేసులు నమోదు కాగా ఈ ఏడాదిలో కేవలం 3 మాత్రమే గుర్తించారు. ప్రమాదాల్లో గతేడాది 14 మంది, ఈ ఏడాది 13 మంది మృతి చెందారు. 2023లో 38 చోరీ కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 21 మాత్రమే నమోదయ్యాయని రికార్డులు చెబుతున్నాయి.

చికిత్స పొందుతూ చిన్నారి మృతి

ఎర్ర సాక్షిత (ఫైల్)

రాజాపేట, డిసెంబర్ 26 : మండలంలోని రేణికుంట గ్రామంలో కాలిన గాయాలతో చికిత్స పొందుతూ గురువారం చిన్నారి మృతి చెందినది. పోలీసులు తెలిపిన వివరాలు.. రేణికుంట గ్రామానికి చెందిన ఎర్ర పరమేశ్-స్వప్న దంపతులకు ముగ్గురు కుమార్తెలు. రెండవ కుమార్తె ఎర్ర సాక్షిత (4)కు ఈనెల 20న ఇంట్లో కట్టెల పోయి వద్ద తల్లి వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు మంటలంటుకొని తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఏఎస్ఐ మైసయ్య తెలిపారు. చిన్నారి మృతదేహానికి పోస్ట్ మార్టం నిర్వహించి అనంతరం కుటుంబ సభ్యులకు అందించారు.

ఆర్టీసీ కండక్టర్ నిజాయితీ

యాదగిరిగుట్ట, డిసెంబర్ 26 : గుట్ట డిపోకు చెందిన ఆర్టీసీ కండక్టర్ రమేశ్ బస్సులో నగదుతో పాటు విలువైన పత్రాలను మర్చిపోయిన ప్రయాణికురాలికి వాటిని అందజేసి తన నిజాయితీని చాటుకున్నారు. మహబూబాబాద్ జిల్లాలోని కే సముద్రానికి చెందిన కె.ఉపేంద్ర అనే ప్రయాణికురాలు ఘట్‌కేసర్ నుంచి జూబ్లీ బస్టాండ్ వరకు గురువారం బస్సులో ప్రయాణించింది. బస్సు దిగే టప్పుడు తన బ్యాగును అక్కడే మర్చిపోయి దిగి వెళ్లిపోయింది. బ్యాగును గమనించిన కండక్టర్ రమేశ్.. దాన్ని భద్రపర్చి డిపోలో ఉన్నతాధికారులకు అందించాడు. డిపో మేనేజర్ శ్రీనివాస్ ప్రయాణికురాలికి ఫోన్ చేసి రూ.1.50 లక్షల నగదుతో పాటు 2 జతల వెండి పట్టీలు, ఆధార్, రేషన్, పాన్ కార్డులు కలిగిన బ్యాగును తిరిగి అప్పజెప్పారు. ఈ సందర్భంగా ప్రయాణికురాలు కండక్టర్ రమేశ్, డిపో ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు.

రాములు మృతి పోరాటాలకు లోటు

రామన్నపేట, డిసెంబర్ 26 : ప్రజల పక్షాన పోరాటం చేస్తూ నిబద్ధతతో పనిచేసే పొట్లచెరువు రాములు మృతి సీపీఎంకు తీరని లోటని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య అన్నారు. కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన రాములు నాల్గో వర్ధంతి గురువారం ఆయన స్తూపానికి జోహార్లు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు.

పోలీస్‌స్టేషన్ ఆవరణలో అల్లుకున్న పచ్చదనం

ఆత్మకూరు(ఎం) పీఎస్ @33 ఇయర్స్

- మండలంలో 23 జీపీలు, 25,336 మంది జనాభాకు పోలీసుల సేవలు
- పచ్చదనంతో ఆహ్లాదకరంగా మండల పోలీస్ స్టేషన్

ఆత్మకూరు(ఎం) పోలీస్‌స్టేషన్ భవనం

ఆత్మకూరు(ఎం), డిసెంబర్ 26 : శాంతిభద్రతలు కాపాడడంతో పాటు ప్రజలకు రక్షణ కల్పించి న్యాయం చేయడంలో పోలీస్ స్టేషన్లు దోహదపడుతాయి. అందులో భాగంగా సెప్టెంబర్ 6, 1991లో మండల పోలీస్ స్టేషన్‌ను నిర్మించగా ఇప్పటికి 33ఏండ్లు పూర్తవుతున్నది. స్టేషన్ పరిధిలో 23 గ్రామపంచాయతీలకు గాను 25,336 మంది జనాభా ఉండగా 35 మంది పోలీస్ సిబ్బంది సేవలు అందిస్తున్నారు.

పచ్చదనం, పరిశుభ్రంగా..

బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన హరితహారంలో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బంది.. స్టేషన్ ఆవరణలో అప్పుడు నాటిన 130 మొక్కలు నేడు ఏపుగా పెరిగి ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. స్టేషన్ పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండడంతో ఇతర స్టేషన్లకు ఆదర్శంగా నిలుస్తున్నది.

శాంతిభద్రతల కోసం కృషి

పోలీస్ స్టేషన్ ఏర్పడి 33 సంవత్సరాలు పూర్తి కావడం సంతోషకరం. మండలంలోని అన్ని గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలు కాపాడడంలో సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారు. పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని కలిగించే విధంగా కృషి చేస్తున్నాం. ఎలాంటి కక్ష సాధింపులు లేకుండా ఫిర్యాదు దారులందరికీ న్యాయం చేస్తూ ఆత్మస్థైర్యంతో ముందుకు పోతున్నాం. నేరాల నియంత్రణపై ఎప్పటికప్పుడు సిబ్బందితో కలిసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

– ఎస్ కృష్ణయ్య, ఎస్ఐ

మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

టీఎస్‌యూటీఎఫ్ మహాసభలను విజయవంతం చేయాలి

ఆత్మకూరు(ఎం), డిసెంబర్ 26 : ఈ నెల 28నుంచి 30 వరకు నల్లగొండ పట్టణంలో జరిగే టీఎస్‌యూటీఎఫ్ విద్య, వైజ్ఞానిక ఆరో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు ముక్కెర్ల యాదయ్య, కార్యదర్శి మెతుకు సైదులు అన్నారు. మండల కేంద్రంలో గురువారం మహాసభల పోస్టర్లను వారు విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా, మండల నాయకులు స్వామి, రమేశ్, వెంక న్న, కరుణాకర్, రవి, ఎల్లయ్య, సోమయ్య, శ్రవణ్‌కుమార్, సునీత, అనిత, శ్యామల పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో సీపీఐ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు

ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ నిరంతర పోరాటం

- మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు

చౌటుప్పల్, డిసెంబర్ 26 : ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ నిరంతరం పోరాటం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు. పట్టణంలో సీపీఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో గురువారం ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈనెల 30న నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే సీపీఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, నాయకులు పగిళ్ల మోహన్‌రెడ్డి, ఉడుత రాములింగం, పిల్లి శంకర్, కొండూరు వెంకటేశ్, ఎస్ఏ రహమాన్, టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్, రొండి నర్సింహ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంతో పాటు గ్రామగ్రామాన సీపీఐ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. సీపీఐ జిల్లా నాయకుడు ఉప్పల ముత్యాలు, మండల కార్యదర్శి మారుపాక వెంకటేశ్, బుచ్చిరెడ్డి, పురుషోత్తం, లాల్‌రెడ్డి, ఐలయ్య, సత్తయ్య, వెంకటయ్య, నర్సయ్య, పెంటయ్య, నారాయణ పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో సీపీఐ కార్యవర్గ సభ్యుడు బోడ సుదర్శన్ పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. పోలెపాక యాదయ్య, బాలగోని సత్యనారాయణ, ఎలగందుల అంజయ్య, సలిగంజి వీరాస్వామి పాల్గొన్నారు.

రామన్నపేట : మండలకేంద్రంలో సీపీఐ జెండాను పార్టీ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ ఆవిష్కరించి మాట్లాడారు. నాయకులు ఎర్ర రమేశ్, శివరాత్రి సమ్మయ్య, ఊట్కూరి భగవంతం, బాగోని మల్లయ్య, గంగాపురం వెంకటయ్య పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలో సీపీఐ మండల కార్యదర్శి రేఖల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఉప్పుల శాంతికుమార్, కందుకూరి వెంకన్న, చెడిపల్లి రవీందర్, సుదర్శన్‌రెడ్డి, నాగిరెడ్డి, నగేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మోత్కూరు : పట్టణంలోని పలు కూడళ్లలో సీపీఐ పార్టీ జెండాలను పార్టీ శా